క్లుప్తంగా

విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే కాటసాని



వేదపండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : విజయవాడలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వాదం స్వీకరించారు. 2024లో జరిగే శాసన సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని కనకదుర్గమ్మ అమ్మవారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

సొంత గ్రామాల్లోనే ఆధార్ సేవలు

సంజామల: ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండా సొంత గ్రామాల్లోనే అధికారులు ఆధార్ సేవలు అందజేస్తున్నారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా సచివాలయాల్లో ఆధార్ సేవలు అందిస్తున్నారు. ఆల్వకొండ, గిద్దలూర్ సచివాలయాల్లో శనివారం నిర్వహించిన ఆధార్ ప్రత్యేక క్యాంప్‌లో ప్రజలు ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు చేయించుకున్నారు. 25 మంది ఆధార్ సేవలు వినియోగించుకున్నారని డిజిటల్ కార్యదర్శులు రాజ, బాలాజీ తెలిపారు.

చిన్నారులకు ప్లేట్ల పంపిణీ



చిన్నారులకు ప్లేటు, గ్లాసు పంపిణీ చేస్తున్న ఎస్ఐ విష్ణు నారాయణ

అవుకు: మండల పరిధిలోని మంగంపేట అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం గుండ్ల శింగవరం సచివాలయ మహిళా పోలీసు విజయలక్ష్మి తన సొంత నిధులతో ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ మేరకు ఎస్ఐ విష్ణు నారాయణ చేతుల మీదుగా చిన్నారులకు వాటిని అందజేశారు. మండల కేంద్రానికి సుదూరంగా కొండల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు తనవంతు సాయం చేసిన చిరు ఉద్యోగి విజయలక్ష్మిని ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో రామాపురం మహిళా పోలీసు సునీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన ముగ్గురిపై శనివారం కేసు నమోదు చేసినట్లు రేవనూరు ఎస్ఐ కల్పన తెలిపారు. గ్రామానికి చెందిన రమేష్ గౌడ్, ప్రసాదు, సుధాకర్, బుజ్జి మధ్య ఇంటి వద్ద స్థలం విషయంలో వాగ్వాదం చోటు చేసుకుందన్నారు. రమేష్‌గౌడ్‌పై ముగ్గురు వ్యక్తులు దాడికి యత్నించారని, బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని యర్రగుడి ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమారుడు రవీంద్రనాథరెడ్డి నగదు బహుమతులు అందజేశారు. ధనలక్ష్మి, శివచరణ్, సుచిత్రకు వరుసగా రూ.3,1 16, రూ.2,116, రూ. 1,116 నగదును హెచ్ ఎం శ్రీవాణితో కలిసి అందజేశారు.

పరామర్శ

బనగానపల్లె రూరల్ : మండలంలోని యనకండ్లకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాగశేషుడు కుమారుడు నాగమద్దిని శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబులరెడ్డి పరామర్శించారు. గుండెపోటు రావడంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాగమద్దిని కాటసాని ఓబులరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సాదుల శివశంకర్‌రెడ్డి, బొబ్బల రామ్మోహన్‌రెడ్డి, మారం ఈశ్వర్‌రెడ్డి, బొబ్బల నాగేంద్రరెడ్డి, వడ్డె సుబ్బరాయుడు, ఈడిగ సంజీవ్‌గౌడ్, బానాల మస్తాన్‌యాదవ్, బోయగోపాల్, శ్రీను, భూపాల్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సంజామల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

సంజామల: నంద్యాలలో జరిగిన జంప్ రోప్ జిల్లాస్థాయి పోటీలలో సంజామల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-17 విభాగం 30 సెకండ్స్ స్పీడ్ ఈవెంట్‌లో జగదీష్, అండర్-17 బాలికల విభాగం 30 సెకండ్స్ స్పీడ్ ఈవెంట్‌లో చిన్మయి, అండర్-14 బాలికల విభాగం 30 సెకండ్స్ స్పీడ్ ఈవెంట్‌లో శృతి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యారు. ఈ మేరకు శనివారం వారిని వ్యాయాయ ఉపాధ్యాయులు బాషాను హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

వైద్య రంగానికి ప్రాధాన్యం

- ప్రజారోగ్య సంరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం
- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైద్య రంగానికి ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యనిస్తుందని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. ప్రజారోగ్య సంరక్షణే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మండల పరిధిలోని తిమ్మనాయినపేటలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను జెడ్పీ చైర్మన్ పరిశీలించారు. ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చిన ప్రజలతో జెడ్పీ చైర్మన్ మాట్లాడి వైద్య సేవలు, మందుల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసీజీ పరీక్షలను పరిశీలించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతు ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల వద్దకే వైద్యాన్ని అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. ప్రతి పీహెచ్‌సీని నాడు-నేడు పథకం కింద అభివృద్ధి చేసి పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. పీహెచ్‌సీల్లో వైద్య సేవలతో పాటు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండటంతో ప్రజలు క్యూకుడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఒకే సారి 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయించిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, నాయకులు పేరం నందకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



వృద్ధుడికి చేస్తున్న ఈసీజీ పరీక్షను పరిశీలిస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



పసుపలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ మానసవీణ



వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న డాక్టర్ నితీశ్

ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

బనగానపల్లె : ప్రజారోగ్య సంరక్షణే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మానసవీణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎస్ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పసుపలలో శనివారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని వారు పరిశీలించి వైద్య పరీక్షలను కూడా చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ వైద్యరంగానికి పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్లు శివశంకరుడు ఫిరోజ్, మంగ్యానాయక్, సోహెల్‌బాబు, లక్ష్మీ 1,647 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్‌బాబు, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, ఉపసర్పంచ్ హేమలతారెడ్డి, నాయకులు రోగెన్న మద్దిలేటినాయక్, పావన్న, ఈశ్వర్‌నాయక్, సోమ్లానాయక్, సొసైటీ ఉపాధ్యక్షులు కుళ్లాయి, పుల్లయ్యగౌడ్, జి రమేష్,రామనాయుడు, సీడీపీఓ ఉమామహేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం గ్రామంలో హెల్త్ క్యాంప్

డోన్ రూరల్ : మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్లు రాంభూపాల్, అఖిల్, మధులిక 572 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు వెంకటేశ్వర్లు ప్రజలకు, వైద్య సిబ్బందికి మాస్కులు పంపిణీ చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

ప్యాపిలి: మండల పరిధిలోని బూరుగలలో శనివారం సర్పంచ్ భువనేశ్వరి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు నితిశ్, నుస్రత్ ఉజొహరా, కళ్యాణ్ బాబు, సుకుమార్ 526 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలకృష్ణుడు, వైద్యాధికారులు నితిశ్, నుస్రత్ ఉజొహరా, కళ్యాణ్ బాబు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

కోవెలకుంట్ల: పేద, సామన్య, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని గ్రామస్థాయిలో ఉచితంగా అందిస్తూ పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోందన్నారు. స్పెషలిస్ట్ వైద్యులు గ్రామాలకే వచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారన్నారు. శనివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 1వ గ్రామ సచివాలయ పరిధిలోని వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కోవెలకుంట్ల సీహెచ్‌సీ, మాయలూరు, దొర్నిపాడు పీహెచ్‌సీలకు చెందిన డాక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, సోఫి యా, రాబర్ట్‌కెన్నెడి, అశోక్, నాగేంద్ర ఆయా కాలనీలకు చెందిన 726 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి హెల్త్ క్యాంప్‌ను సందర్శించిన ఆమె ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, ఈఓపీఆర్డీ రాధిక, డిప్యూ టీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ఇమ్రాన్, మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపినాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు మునిస్వామి, దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్లను అందజేస్తున్న ఏపీఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి

శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయం మూసివేత



శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంను మూసి వేస్తున్న వేదపండితులు, అర్చకులు

బేతంచెర్ల: చంద్రగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయాన్ని శనివారం సాయంత్రం మూసివేశారు. వేదపండితులు జ్వాలా, కళ్యాణ చక్రవర్తి, ప్రధాన అర్చకుడు మద్దిలేటి స్వామి తదితరులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేశారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయ సంప్రోక్షణ అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు.

ఆలయాలు మూసివేత

బనగానపల్లె రూరల్ : పాక్షిక చంద్రగ్రహణం నేపథ్యంలో మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి, నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయాలను శనివారం సాయంత్రం మూసివేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆలయాల ఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, రామానుజన్ తెలిపారు.

డోన్ టౌన్ : పాక్షిక చంద్ర గ్రహణం నేపథ్యంలో పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలను శనివారం సాయంత్రం మూసివేశారు. ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని అర్చకులు తెలిపారు.



యాగంటి ఆలయ ప్రధాన ద్వారం తలుపులు మూసివేసిన ఆలయ సిబ్బంది, అర్చకులు

సంక్షిప్తం

2నుంచి 'గడపగడపకు మన ప్రభుత్వం'

అవుకు: మండల కేంద్రం అవుకు రెండవ గ్రామ సచివాలయ పరిధిలో నవంబర్ 2,3వ తేదీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారని తెలిపారు. ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు.

క్రీడాపోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని హెచ్‌ఎం పద్మావతి తెలిపారు. ఇటీవల నంద్యాల, కర్నూలు జిల్లాల్లో జరిగిన జిల్లా స్థాయి హాకీ అండర్-17 విభాగంలో పదవ తరగతి విద్యార్థినులు నందిని, తేజశ్రీ, అండర్-14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని దొనపాటి హర్షిత, బేస్‌బాల్ అండర్-14 విభాగంలో 9వ తరగతి విద్యార్థినులు శృతి, కీర్తన, సాఫ్ట్ బాల్ అండర్ 14 విభాగంలో విద్యార్థులు శివ, తేజశ్రీ, కబడ్డీ అండర్-14 విభాగంలో 9వ తరగతి విద్యార్థిని రాజేశ్వరి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు విద్యార్థులతోపాటు పాటు వ్యాయామ ఉపాధ్యాయులు దత్తయ్య, హరికృష్ణలను హెచ్‌ఎం అభినందించారు.

మోటార్ చోరీ

డోన్ రూరల్ : మండల పరిధిలోని మల్లెంపల్లి గ్రామానికి చెందిన రైతు సుంకన్నకు చెందిన పొలంలోని మోటార్‌ను శుక్రవారం రాత్రి చోరీకి గురైంది. రూ. 60వేల మోటార్ దొంగలించారని రూరల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

బేతంచెర్ల: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని హైదరాబాద్, కర్నూలుకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ద్వారకనాథ్, జ్ఞాన ప్రకాశ్ తెలిపారు. శనివారం పట్టణంలోని నంద్యాల రహదారిలోని వీరబ్రహ్మేంద్ర పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ధ్యానాభిలాషులతో వారు సమావేశం నిర్వహించారు.

బహుమతుల ప్రదానం

బేతంచెర్ల: స్థానిక అమ్మవారిశాల్లో దసరా ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు, వాసవీ మహిళా మండలి సభ్యులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులను ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండా గోపాల్, కందగడ్డల మోహన్ రావు, గురవయ్య, జయచంద్రయ్య, శేఖరయ్య అభినందించారు.

ఓబీసీ మోర్చా జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా ఆచారి

డోన్ టౌన్ : బీజేపీ ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన రాఘవేంద్ర ఆచారిని రాష్ట్ర కమిటీ నియమించడంపై శనివారం ఓబీసీ, బీజేపీ, కిసాన్‌మోర్చా, వీహెచ్‌పీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆచారి తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

డోన్ రూరల్ : రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి సూచించారు. స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంతో శనివారం నియోజకవర్గంలోని డీఆర్‌డీఏ, సీఎస్ఎఫ్ సిబ్బందికి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి పెట్టుబడి తగ్గించేలా చూడాలన్నారు. అలాగే రైతులకు సంఘాలను ఏర్పాటు చేసి, పెట్టుబడి అవసరాలను తీర్చాలన్నారు. సమావేశంలో సీఎస్ఎఫ్ రీజనల్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య, డీపీఎంయూ నరేందర్‌రెడ్డి, సలాం, డోన్ ఏరియా కోఆర్డినేటర్ రామాంజినేయులు, డోన్, ప్యాపిలి, బేతంచెర్ల సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

డోన్ టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతలు విశేష స్పందన లభించింది. స్థానిక సాయి ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ప్రారంభించగా డోన్, బేతంచెర్ల, అవుకు, బనగానపల్లె, ప్యాపిలి మండలాలకు చెందిన పోలీసులు, అధికారులు, సిబ్బందితో పాటు యువత 145 మంది రక్తం దానం చేశారు. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి సీఐలు ప్రవీణ్‌కుమార్, ప్రియతంరెడ్డి, సుధాకర్ రెడ్డి, డోన్ టౌన్, రూరల్ ఎస్ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్యాపిలి ఎస్ఐ రాజ్‌కుమార్, బేతంచెర్ల ఎస్ఐ శంకర్‌నాయక్, అవుకు ఎస్ఐ విష్ణు నారాయణ తదితరులు రక్తదానం చేశారు. రక్త దాతలకు డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేసారు.

నేడు 3కిలో మీటర్ల పరుగు పందెం: పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడు కిలో మీటర్ల దూరం పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిపరులు 29వ తేదీ ఉదయం 6గంటలకు పట్టణ సమీపంలోని జాతీయ రహదారి కంభాలపాడు సర్కిల్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు వరుసగా రూ.5వేలు, రూ. 3వేలు, 2వేలు, రూ. వెయ్యి, రూ. ఐదు వందలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని సీఐ తెలిపారు.

వాహనల తనిఖీ

డోన్ రూరల్ : పట్టణం సమీపంలోని 44వ జాతీయ రహదారిపై శనివారం ఆర్‌టీఓ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. మదనపల్లికి చెందిన టూరిస్ట్ బస్సుకు సంబంధించిన రికార్డు తనిఖీ చేయగా పర్మిట్ లేకపోవడంతో రూ.83,990 జరిమాన విధించామని ఆర్‌టీఓ తెలిపారు. అలాగే రోడ్డుట్యాక్స్ చెల్లించని జవాన్ల వాహనాలకు రూ. 24,950 జరిమానా విధించామన్నారు. నిబంధనల పాటించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహోన్నతుడు వాల్మీకి మహర్షి

డోన్ : మానవాళికి నైతిక విలువలు, సత్ప్రవర్తన నేర్పిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కర్నూలు సర్వజన వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవక్రిష్ణ, పీఆర్ ఏఈ నారాయణ పేర్కొన్నారు. వాల్మీకి జయంతి ఉత్సవాలను శనివారం స్థానిక వాల్మీకి సర్కిల్‌లోని మహర్షి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం రాష్ట కార్యదర్శులు శీలం భాస్కర్‌నాయుడు, పూల శీను, వీఆర్‌పీఎస్ రాష్ట గౌరవాధ్యక్షుడు వలసల రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు తదితర వాల్మీకి నాయకులు మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలో హైందవ సంస్కృతి అన్ని సంస్కృతులలో మహోన్నతమైనదన్నారు. గురువు, దైవం, తల్లి, తండ్రుల ఔనత్యాన్ని మానవాళికి చక్కగా తెలియపరిచిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. నైతిక విలువలు, సత్ప్రర్తన కలిగివుంటే ఆరోగ్యకరమైన సమాజం, కుటుంబ వ్యవస్థ చక్కగా ఉంటాయని బోధించారని గుర్తు చేశారు.

వాల్మీకి మందిరం ఏర్పాటుకు కృషి

డోన్ నియోజకవర్గంలో వాల్మీకుల సంఖ్య అత్యధికంగా ఉన్నందువల్ల కల్యాణ మండపం, వాల్మీకి, సీతారాముల దేవాలయాల నిర్మాణానికి కృషి చేస్తామని వాల్మీకి సంఘం నేతలు భాస్కర్‌నాయుడు, పోస్టుపసాద్ తెలిపారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో త్వరలోనే వాల్మీకి మందిర నిర్మాణానికి స్థలం కేటాయించి నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయాలని కోరతామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, నాయకులు ఆర్ట్ రమణ, బోయ కళావతి, మేకల విమల, మాజీ కౌన్సిలర్లు మేకల రాజు, వంశి, మాజీ ఎంపిటిసి హనుమన్న, టెంకాయల కేశవ, ఎర్రిస్వామి, మిద్దెపల్లె గోవిందు, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, చెక్కభజన శ్రీను, న్యాయవాదులు శ్రీరాములు, క్రిష్ణమూర్తి, శివరామక్రిష్ణ, రాజేష్, మహేంద్ర నాయుడు పాల్గొన్నారు.





మహర్షికి నివాళులర్పిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు



వాల్మీకి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రామాయణం ప్రతి ఒక్కరూ చదవాలి

డోన్ టౌన్ : మానవాళి జీవితంతో ముడిపడి ఉన్న రామాయణ గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని హెచ్‌ఎం పద్మావతి సూచించారు. వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని స్థానిక పాతపేట హైస్కూల్లో శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె వాల్మీకి జీవిత చరిత్ర విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, వెంకటలక్ష్మీ, లక్ష్మయ్య, మధుసూదనరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, భూకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, దేవేంద్రప్ప, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో శనివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాల్మికి సోదరులు శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

కొలిమిగుండ్ల: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను శనివారం వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కొలిమిగుండ్లలోని లలితా సుందరేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్ర పటం వద్ద వేదపండితులు ఆలూరి నరసింహప్రసాద్ అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి వాల్మీకి మహర్షి వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు ఎస్ఐని సన్మానించారు.

ఘనంగా వాల్మీకి జయంతి

కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోవెలకుంట్ల మండలంలోని అమడాలలో వాల్మీకి సంఘం నాయకుడు శంకరయ్య ఆధ్వర్యంలో నాయకులు వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలోని పంచముఖ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో వాల్మీకి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఎంవీ సుబ్బయ్య ఆధ్వర్యంలో మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక గాంధీసెంటర్ నుంచి సంతమార్కెట్, పాండురంగస్వామిదేవాలయం, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా గ్రామ పంచాయితీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, బాలవెంకట, రంగడు, తదితరులు పాల్గొన్నారు.



కోవెలకుంట్లలో వాల్మీకి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహిస్తున్న వాల్మీకులు

వాల్మీకి సోదరులు స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అలాగే మీర్జాపురంలోని వాల్మీకి ఆలయంలో స్వామికి ఉదయమే ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మేళతాళాలు, చెక్కభజన గీతాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సీతారామయ్య, మాజీ ఎంపీపీ రామాంజనేయులు, నాయకులు ప్రసాద్, వెంకటేష్,హుశేని, ఎంకె నాయుడు, చంద్ర, రంగస్వామి, బాలహుశేని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

బనగానపల్లె రూరల్ : స్థానిక గ్రంథాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని శనివారం అధికారి బషీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేశారు. వాల్మీకి సేవలను బషీర్ అహమ్మద్ గుర్తు చేశారు. అదేవిధంగా పట్టణంలోని బోయపేటలోని శ్రీసీతారాముల ఆలయంలో వాల్మీకి సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, నాగరాజు, నవీణ్, మనోహర్,శ్రీహరిల ఆధ్వర్యంలో మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నంద్యాల రహదారిలోని వాల్మీకి దేవాలయంలో సంఘం నాయకులు రాముడు, బ్రహ్మనాయుడు, ఆకుల రమణ,కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, మనోహర్, మల్లి, హరి, నిరంజన్, రవి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గూటుపల్లె గ్రామంలో సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ రంగస్వామి తదితర వాల్మీకులు మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహర్షి చిత్రపటానికి గ్రామోత్సవం నిర్వహించారు. బుగ్గానిపల్లె, ముద్దవరం గ్రామాల్లోని వాల్మీకి దేవాలయాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.



కొలిమిగుండ్లలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



బనగానపల్లె బోయపేటలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేస్తున్న మహిళలు



బేతంచెర్లలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



గూటుపల్లెలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం